సాక్షి
చెన్నై | శుక్రవారం | మార్చి 29 | 2019
9

# నేడు శ్రీరామచంద్రలో ఆర్థోపెడిక్ సదస్సు



ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ ఎ.ఎ.షెట్టి పక్కన డాక్టర్ ఆర్ముగం

కొరుక్కుపేట: చెన్నై పోరూరులో గల శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌లో ఆర్థోపెడిక్స్‌లో బయోలాజికల్ థెరపీ అంశంపై ప్రత్యేక సదస్సు జరుగనున్నట్లు ఎస్ఆర్ఎంసి ఆర్థోస్కోపిక్ సర్జరీ హెడ్ సెంటర్ ఫర్ స్పోర్ట్స్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ ఆరుముగం తెలిపారు. గురువారం ఈ సెంటర్‌లో ఏర్పాటయిన విలేకరుల సమావేశంలో ఆయనతోపాటు ప్రొఫెసర్ ఎ.ఎ.షెట్టి, ప్రొఫెసర్ టుంకు కమరుల్ జమాన్, డాక్టర్ విజయ్ డి.షెట్టి పాల్గొన్నారు. ఆరుముగం మాట్లాడుతూ.. సదస్సుకు 350 మంది వైద్య ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఐబీఓఎస్ లైవ్ 2019 పేరిట ఏర్పాటవుతున్న సదస్సులో ప్రత్యేక స్టెమ్‌సెల్ థెరపీ వైద్య ప్రక్రియను ఉపయోగించి ఆర్థోపెడిక్ సమస్యలకు చికిత్సలందించే విషయంపై పలువురు ప్రసంగించనున్నట్లు తెలిపారు. స్టెమ్‌సెల్ థెరపీ ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిందని, దీనిపై మరింత అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ప్రొఫెసర్ ఎ.ఎ షెట్టి, డాక్టర్ విజయ్ డి.షెట్టి ప్రొఫెసర్ టుంకు కమరుల్ జమాన్ ప్రసంగించారు.